# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 20 నవంబరు, 2025 | పేజీలు : 08




2

## పేదలకు అండగా ప్రజాప్రభుత్వం

# ఎన్నో పోరాటాల చరిత్ర సిపిఐది

**సిపిఐ ఆవిర్భావ సభకు తరలి రావాలి**

**రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళపల్లి, కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్**

**ప్రజాపక్షం/పరకాల/రేగొండ :** వచ్చేనెల 26న ఖమ్మం పట్టణంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ ముగింపు సభను విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ కోరారు. బుధవారం కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ ప్రచార జాత పరకాల పట్టణానికి చేరుకున్నది. పరకాల పట్టణంలోని బస్టాండ్ సమీపంలో కళాబృందం పాటలు, నృత్యాలు చేశారు.





అనంతరం శ్రీనివాసరావు, శంకర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఖమ్మం పట్టణంలో దాని ప్రాముఖ్యతను వివరిస్తూ వచ్చే నెల 26న బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో పేదవాళ్ల బాగుకోసం ఎన్నో రకాల పోరాటాలు చేసిన చరిత్ర కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీది అని వారు గుర్తు చేశారు. పేద ప్రజలకు న్యాయం కూడు, గూడు, గుడ్డ లభించాలంటే కమ్యూనిస్టు పార్టీలు ఉండాలన్నారు. పేద ప్రజల కోసం కార్మికుల కోసం, కమ్యూనిస్టు పార్టీ చేయని త్యాగం లేదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణలోని నాలుగు ప్రాంతాలలో వందేళ్ళ ఉత్సవాల ప్రచార జాత తెలంగాణ వ్యాప్తంగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ కమ్యూనిస్టు పార్టీ ప్రాముఖ్యతను వివరిస్తూ పర్యటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, పరకాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి మంద సదాలక్ష్మి,



మండల కార్యదర్శి దుప్పటి సాంబయ్య , ట్రేడ్ యూనియన్ నాయకులు అశోక్‌తో పాటు పలువురు నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**దామెర మండల కేంద్రంలో...**

సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలలో భాగంగా దామెర మండల కేంద్రంలో దామెర మండల కార్యదర్శి కొట్టే పాక రవి అధ్యక్షతన జరిగిన సభలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రహీం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దున్నేవానికి భూమి దక్కాలని ప్రజలకు సమన్యాయం దక్కాలని ఎన్నో వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మంది బలిదానాలు చేశారన్నారు. పది లక్షల ఎకరాల భూమిని పంచి 3000 గ్రామాలను విముక్తిని చేశారు ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక ఉద్యమాలలో ప్రతి ఒక్కరూ ముందుండి పోరాడాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవైన శంకర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి

తరువాయి 2లో







## కలెక్టర్ పి.ప్రావీణ్య

# వయోవృద్ధులు సమాజానికి జ్ఞాన బాండాగారాలు

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** వయోవృద్దులు సమాజానికి జ్ఞాన బండాగారాలు అని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా మహిళా శిశు వయోవృద్దులు, వికలాగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్దుల వారోత్సవాలు 2025ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన తో ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్దులు మన సమాజానికి అపారమైన జ్ఞాన బాండగారమన్నారు. వారి అనుభవాలు, మార్గదర్శకాలు, భవిష్యత తరాల నిర్మాణానికి దిక్సూచి లాంటివి అని అన్నారు. వయోవృద్దుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించాలని సంబందిత శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులను ఆమె సూచించారు. వయో వృద్దుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకు వచ్చిన వయోవృద్దుల సంక్షేమ చట్టం 2007 జిల్లాలో పటిష్టంగా అమలు అవుతుందన్నారు. ఈ చట్టం అమలు కోసం జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ చట్టం ద్వారా పరిష్కరించిన వివిధ కేసుల వివరాలను కలెక్టర్ వెల్లడించారు. వివిధ రంగాలలో పనిచేసిన వయోవృద్దులు వారి అనుభవాలను భావితరాలకు అందించాలని కలక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, జిల్లా విద్యా శాఖ అదికారి వెంకటేశ్వర్లు వయోవృద్దుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పేదలపాలిట పెద్ద దిక్కు

# సిఎం సహాయనిధి

**62 మంది లబ్ధిదారులకు రూ.42 లక్షల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గతపాలకుల హయాంలో జరిగిన ఆర్థిక సంక్షోభం వల్ల ప్రజలు ఇబ్బంది కలగకూడదని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో జాప్యం చేయడం లేదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి 11 వ మరియు 29 డివిజన్ వరంగల్ మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు రూ.42,59,096 కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను, మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. సహాయం అని కోరి క్యాంపు కార్యాలయం వచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సీఎం సహాయనిధి, ఇతరత్రా సహాయం అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. గతంలో పర్సంటేజ్

తరువాయి 2లో



## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

# గ్రంథాలయ వారోత్సవాల్లో మహిళలకు ప్రత్యేక స్థానం

**ప్రజాపక్షం/మెదక్ :** గ్రంథాలయ వారోత్సవాల్లో మహిళల విజయాలను గుర్తించడం, వారికి సమానత్వం గురించి అవగాహన కల్పించడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 6వ రోజు బుధవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరై మెదక్ ఆర్డిఓ రమాదేవితో కలిసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత నాణేల సేకరణ ఎగ్జిబిషన్ తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం అనేది ఒక సంప్రదాయంగా వస్తుందని ఇది గ్రంథాలయాలలో మహిళల పాత్ర, ప్రాముఖ్యతను గుర్తించడం కోసం చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను ఉపయోగించుకుని పుస్తక పఠనం

తరువాయి 2లో



## పేదలకు అండగా ప్రజాప్రభుత్వం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పేద ప్రజలకు అండగా ఉడేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమేనని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, సీఎం సహాయ నిధి లబ్దిదారులకు చెక్కుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబం భరోసా పొందేలా అవసర సమయంలో ప్రభుత్వం చేతెత్తి నిలబడేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సహాయ నిధి ద్వారా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద కుటుంబాల వివాహ ఖర్చులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం పలువురు కుటుంబాలకు బలంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరనీయం...**

భారతదేశానికి తొలి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ చేసి సేవలు చిరస్మరణీయంగా ఉన్నాయని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరలు పాల్గొన్నారు.

## పేదలపాలిట పెద్ద దిక్కు సీఎం సహాయనిధి

(మొదటిపేజీ తరువాయి)

లేకుంటే పనులు కాకపోయేవి కానీ పారదర్శకంగా ప్రజా ప్రభుత్వంలో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో మహిళలకు ప్రత్యేక స్థానం

(మొదటిపేజీ తరువాయి)

చేసి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం కార్యదర్శి వంశీ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు రాగి అశోక్, సమియోద్దీన్, గంగాధర్, శంకర్, ముత్యం గౌడ్, బొజ్జ పవన్, దయాసాగర్, మన్సూర్, సిబ్బంది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీ షర్టులు, షూస్ అందజేత



**ప్రజాపక్షం/రాయపర్తి:** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం రాయపర్తి మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూస్, టై, బెల్టులు, టీ షర్టులు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు దాత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నో పోరాటాల చరిత్ర సిపిఐది

(మొదటిపేజీ తరువాయి)

పల్లె నరసింహ, కన్నం లక్ష్మీ నారాయణ, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అలిన్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, సిపిఐ కార్యవర్గ సభ్యులు ఏదునూరి వెంకట రాజం, కొట్టేపాక రవి, జక్కు రాజు గౌడ్, అల్వాల రాజు, హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, మోత లింగారెడ్డి, గిన్నారపు రోహిత్,వసుకుల భరత్, దీన, విజయలక్ష్మి, భూక్య సరూప, సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

**భారత కమ్యునిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు**

భారత కమ్యూనిస్ట్ పార్టీ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అదిలాబాద్ (జోడేఘాట్) నుండి భద్రాచలం వరకు జరిగే బస్ జాత సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తక్కలపెల్లి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో జరిగే జాత బుధవారం భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంకు రావడం జరిగింది. జాత బృందాన్ని భారత కమ్యునిస్టు పార్టీ రేగొండ మండల సమితి ఆధ్వర్యంలో పుల మాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా సిపిఐ రాష్ట్రసహాయ కార్యదర్శి తక్కళ్లపెల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, సిపిఐ పార్టీ 100 ఏండ్ల చరిత్ర లో బడుగు బలహీన వర్గాల కోసం నిత్యం పని చేసింది అని నాడు బు స్వాముల భూముల్లో ఎర్రజెండా పాతి దున్నే వాడికే భూమి అనే నినాదంతో నీరు పేదలకు భూములను పంచిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని అన్నారు ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అడివిలోని అన్న లను గ్రామం లోకి తీసుకువచ్చి నిర్ధాక్షణంగా చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరుగాలం పందించిని పంటలు అకాల వర్షాలకు పూర్తిగా నేల మట్టం అయిపోయి తీవ్ర నష్టానికి గురైన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం సిగ్గు చేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కలివెని శంకర్, మారేపాక అనిల్, కేశిరెడ్డి మణికంఠ రెడ్డి, పల్లె నరసింహ, జిల్లా కార్యదర్శి కొరిమి రాజకుమార్ రేగొండ మండల కార్యదర్శి పెంట రవి, జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ల శాంతి కుమార్, నాయకులు అన్నారపు రాజేందర్, గుంటి చంద్రమౌళి, చిట్యాల మండల నాయకులు మహేందర్, పరిమళ రాజయ్య, నిమ్మల రాజయ్య, ఎండి నభి, బాబు రావు, భాగ్య, కడారి భవాని, కూరాకుల లలితాతో పాటు 150 మంది సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధులకు అండగా జిల్లా యంత్రాంగం



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** వృద్ధులకు అండగా జిల్లా యంత్రాంగం ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం శామీర్‌పేటలోని రుద్రమదేవి ఓల్డ్ హోమ్ సేవ సొసైటీ నందు నిర్వహించగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమ చట్టం ట్రిబ్యునల్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని అప్పిలేట్ ట్రిబ్యునల్ మా ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. వృద్ధ ఆశ్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు, జిల్లా కమిటి సభ్యులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కోదండరాములు, సతీష్, జిల్లా స్థాయి కమిటి సభ్యులు పరుశరాములు, హేమలత, క్యాథరిన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ బాధ్యులు వెంకట మల్లారెడ్డి, రామస్వామి, రాజయ్య, బిక్షపతి పాల్గొన్నారు.

# క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

### బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి



**ప్రజాపక్షం/నర్సంపేట (నల్లబెల్లి) :** క్రీడల్లో విద్యార్థులు రాణించాలని బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 7, 8వ తరగతి చదువుతున్న హారిక, మహాలక్ష్మి , అక్షితలు రన్నింగ్ లాంగ్ జంప్, షాట్ పుట్ లలో రాష్ట్ర స్థాయిలో ఎంపికయ్యారు. బిసి హక్కుల సాధన సమితి, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు వసంత అధ్యక్షతన జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులను శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లబెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గోల్డ్ మెడల్ సాధించిన హారిక, సిల్వర్ మెడల్ సాధించిన మహాలక్ష్మి , కాంస్య పథకం సాధించిన అక్షితలు చదువుతో పాటు క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలలో పోటీలలో పాల్గొని మన జిల్లాకు మన రాష్ట్రానికి చదువుతున్న నల్లబెల్లికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలనికోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక నాయకులు భట్టు సాంబయ్య, పరికి కోర్నేలు, బిసి హక్కుల సాధన సమితి నాయకులు మామిళ్ల పెద్ద ఐలయ్య, దిండు భరత్, మహిళా సంఘాల సిఏ మనుగొండ ప్రసాద్, ఉపాధ్యాయులు రవి, వసంత, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద మూలికా వైద్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ బుధవారం మండల కేంద్రంలోని ఆయుర్వేద మూలికా వైద్యం, ప్రకృతి వైద్య కేంద్రాలుగా కొనసాగుతున్న అన్ని కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యశాల, ప్రకృతి వైద్యశాల మూలికా వైద్యం లాంటి కేంద్రాలు నడపాలంటే తగిన విద్య అర్హత, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్స్ తప్పక కలిగి ఉండాలని, నాటు వైద్యం చేయరాదని, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్ట్ నిబంధన ప్రకారం లేని వాళ్లు వైద్యం వెంటనే ఆపేయాలని బోర్డులను వెంటనే తీసివేయాలని అలాగే కొనసాగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, హెల్త్ సూపర్‌వైజర్ దామోదర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వినియోగంతో జ్ఞానం పెరుగుతుంది



**ప్రజాపక్షం/ములుగు :** గ్రంథాలయ వినియోగంతో జ్ఞానం పెరుగుతుందని విద్యార్థులు గ్రంథాలయానికి వెళ్ళి పుస్తక పఠనం చేయడం అలవర్చుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీలత అన్నారు. ములుగు మండలం దేవగిరి పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు గ్రంథాలయ ఆవశ్యకత చరిత్ర తదితర అంశాలపై వివిధ పోటీలు నిర్వహించి విద్యార్థులకు గ్రంథాలయ వినియోగంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు బహుమతులు ప్రధానం చేశారు. గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలని అన్నారు. సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలు దోహదపడతాయని అన్నారు. గ్రంథాలయం వెళ్ళడం వలన పుస్తక పఠనంలో మెలకువలు తెలుస్తాయని అన్నారు. అలాగే లైబ్రేరియన్ మౌనిక మాట్లాడుతూ గ్రంథాలయ ఉపయోగాలు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీలత, లైబ్రేరియన్ మౌనికతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యావత్ భారతవనిని ఒక్కటిగా నిలిపిన వందేమాతర గీతం



**ప్రజాపక్షం/ములుగు :** యావత్ భారతవనిని ఒక్కటిగా నిలిపి గీతం వందేమాతర గీతం అని బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించుటంలో భాగంగా ములుగు జిల్లాలో ఈ నెల 22వ తేదీన ఉదయం 10గంటలకు వందేమాతరం గీతాన్ని ఆలపించడం జరుగబోతున్నదని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మండలాధ్యక్షులు విధిగా వందేమాతరం గీతాన్ని ఆలపించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయాలని పిలుపునిచ్చారు. యావత్ భారతావనిని ఒక్కటిగా నిలిపి, దేశభక్తిని ఐక్యతను చాటి చెప్పిన ఈ గీతాన్ని విద్యార్థులు, యువకులు, ప్రజలను భాగస్వాములను చేసి వందేమాతరం గీతాన్ని ఆలపింప జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, వందేమాతరం గీతం కార్యక్రమం జిల్లా కన్వీనర్ జాడి వెంకట్, కోకన్వీనర్‌లు అల్లె శోభన్, బైకాని మహేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూక్య జవహర్‌లాల్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపిపి

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** మండలంలోని మంగళవారిపేట గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు మూడు వీరన్న తండ్రి మూడు బాలు నాయక్ అకాల మరణంతో అతని భౌతికాయాన్ని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు మాలక్ష్మి వెంకటరామ నరసయ్యలు బుధవారం సందర్శించి బాలునాయక్ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ డైరెక్టర్ భూషబోయిన రాజు, మాజీ సర్పంచ్ లావుడ్యా రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పైండ్ల యాదగిరి, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షుడు బొల్లు మురళి యాదవ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు జలగం బాబు, మక్కా పెద్ద వెంకన్న, పీర్ నాయక రామ్మూర్తి, మేకల శ్రీనివాస్, గొంది నరసయ్య, గోలి స్వామి, మేకల కేశవులు, లకావత్ రవి, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బాలల వేధింపుల నివారణ దినోత్సవం



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని విజ్డమ్ పాఠశాలలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్, ప్రతిభ స్వచ్ఛంధ సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ బాలల వేధింపుల నివారణ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు స్వయం కృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, పాఠశాల డైరెక్టర్ సయ్యద్ జావిద్లు మాట్లాడుతూ బాలల వేధింపులు లేని నూతన సమాజాన్ని నిర్మించడానికి సమాజంలోని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సమాజంలో బాలల, ముఖ్యంగా బాలికలపైన నిత్యం వేధింపులు జరగడం శోచనీయమన్నారు. బాలల పైన లైంగికంగా, శారీరకంగా వేధింపులు, రకరకాలుగా జరిగే హింసలను వ్యతిరేకించాలన్నారు. బాలబాలికలు ధైర్యంగా సమస్యలను ఎదిరించాలని, ప్రతిఘటించాలన్నారు. బాలల పైన వేధింపులు, హింసలు జరిగినప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100 టోల్ ఫ్రీ నంబర్స్కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి రక్షణ పొందాలన్నారు. ఈకార్యక్రమంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, ప్రతిభ సంస్థ ఉపాధ్యక్షులు బోయిని వెంకటస్వామి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ చీఫ్ అడ్వైసర్ నాజియా ఇక్బాల్, ఉపాధ్యాయులు హారిక, సుకన్య, అరుణ, ఎన్సిసి ఇంచార్జి ప్రశాంత్, బాలబాలికలు పాల్గొన్నారు.

## పేదరికాన్ని పారదోలడానికి ఇందిరాగాంధీ



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** దేశంలో పేదరికాన్ని పారదోలడానికి కృషిచేసిన మహానేత ఇందిరాగాంధీఅని మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలీల్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 108వ జయంతిని పురస్కరించుకుని బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నీరుటి లక్ష్మీనారాయణ, ఎస్టిసెల్ రాష్ట్ర నాయకులు వెంకట నాయక్, మాజీ వార్డ్ కౌన్సిలర్లు హరి నాయక్, నిమ్మల శ్రీను, పోతురాజు రాజు, చలమల్ల నారాయణ, లింగాల వీరభద్రం గౌడ్, మహబూబాబాద్ జిల్లా మైనారిటీ నాయకులు ఎండి హరుణ్, మహబూబాబాద్ జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు బోడ రవి నాయక్, 11వ వార్డు కాంగ్రెస్ నాయకులు నజీర్, మహబూబాబాద్ పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు తేజావత్ శంకర నాయక్, జిల్లా బీసీ సంఘం నాయకులు శంతన్ రామరాజు, సిరిపురం వీరన్న బొల్లు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు రాజ్యమేలినప్పుడే రుగ్మతలన్నింటికీ పరిష్కారం

### మాజీ శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బి.అజయ్ సారధి రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం హై స్కూల్, కాలేజ్ స్థాయి విద్యార్థినిలకు 'రంగోళి పోటీలు' నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్సారథిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పుస్తకాలు రాజ్యమేలినప్పుడే నేటి సమాజంలోని రుగ్మతలన్నింటికీ పరిష్కారం లభిస్తుందని అన్నారు. నాడు స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలను ఉత్తేజపరిచినవి గ్రంథాలయలేనని, ఆనాడు గ్రంథాలయాలలోని పుస్తకాలు, పత్రికలు ప్రజలకు స్వతంత్ర భావన, సమానత్వం, గురించి తెలిపి వారిలో చైతన్యం కలిగించాయని తెలిపారు. పేద అట్టడుగు వర్గాల్లో, పేదరిక నిర్మూలనకు, జీవితకాల అభ్యాసం కొరకు పాటు పడుతున్నాయని, ప్రజలు చైతన్యవంతంగా ఉండాలంటే గ్రంథాలయాల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని అన్నారు. ఏ దేశంలోనైనా ఏ ప్రాంతంలోనైనా గ్రంథాలయాలు అక్కడి ప్రజల ఔన్నత్యానికి ప్రతీకలని, గ్రంథాలయాలను ఆలంబనంగా చేసుకొని ఎందరో నిరుద్యోగ యువత విజ్ఞానాన్ని పెంచుకొని ఉన్నంత శిఖరాలు చేరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ,జి.విజేందర్, సిహెచ్.రవి, రుద్రారపు వీరేందర్, బి.భూలక్ష్మి , బి యాదమ్మ, రిటైర్ లైబ్రేరియన్ గూడ నరేందర్, సీనియర్ గ్రంథాలయ పాఠకులు గాదేం శ్యామ్ ప్రసాద్, అబ్బగాని భాస్కర్, పెరుగు కుమార్, వి.రవి, సిహెచ్.వెంకన్న, అనిల్ జంపాల నారాయణ ,శారద, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి, గార రవిచంద్రబోస్, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం మహబూబాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ డిఈ, హౌసింగ్ ఏఈ, వార్డ్ ఆఫీసర్లతో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి కోరారు. ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులకు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యలన్నీ పరిష్కరించి లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని కోరారు. అధికారులు పెట్టే కొర్రీలతో ఇందిరమ్మ లబ్ధిదారులు భయభ్రాంతులకు గురై మధ్యలోనే కొంతమంది ఇండ్లు కట్టాలా? వద్దా? అని ఇబ్బందులు పడుతున్నారని అటువంటి సమస్యలు రాకుండా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎటువంటి సమస్యలు వచ్చినా సంబంధిత అధికారులు వెళ్లి పరిష్కరించి ఇండ్లు సక్రమంగా నిర్మించుకొని బిల్లులు ఇచ్చే విధంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు చరణ్, భాస్కర్, రేషపల్లి నవీన్, జనగం ప్రవీణ్, గాదం శ్యాంప్రసాద్ యాదవ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా కొనసాగుతున్న కొండాయి బ్రిడ్జి నిర్మాణ పనులు

### కొండాయి బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ప్రజాపక్షం/ములుగు :** మండలంలోని కొండాయి గ్రామంలో రూ.16కోట్ల నిధులతో చేపడుతున్న పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, నాణ్యత ప్రమాణాలు పాటించి చేపడుతున్నారని బ్రిడ్జి నిర్మాణం అతి త్వరలో పూర్తయి ప్రజల సమస్యలు తీరనున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఏటూరునాగారం మండలం, కొండాయి బ్రిడ్జి నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా చిటమట రఘు మాట్లాడుతూ కొండాయి బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్తో మాట్లాడి త్వరగా పనులు పూర్తి చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా బ్రిడ్జి పనులు డే అండ్ నైట్ నడుస్తున్నాయని, కాంట్రాక్టర్ కూడా బ్రిడ్జి పనులను నాణ్యతతో చేస్తున్నారని, ఎండాకాలం వరకు పనులన్ని పూర్తి అవుతాయని అన్నారు. అదేవిధంగా మేడారం జాతరకు చిన్నబోయిపల్లి టూ మేడారం వరకు భక్తులు వెళ్ళుటకు కొండాయి వాగుపై రూ.50లక్షల రూపాయలతో రోడ్ల నిర్మాణం కోసం మంత్రి సీతక్క మంజూరు చేయించారు. టెండర్ కూడా పూర్తయిందని రెండు రోజులలో రోడ్డు పనులు చేస్తారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంత్రి సీతక్క అధికారులతో ఇప్పటికప్పుడు విచారణ చేపడుతున్నారు. అతి త్వరలో శాశ్వతంగా కొండాయి ప్రజల సమస్యలు తీరనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టి సెల్ అధ్యక్షులు చేల వినయ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, జిల్లా నాయకులు దబ్బకట్ల సత్యనారాయణ, గంపల శివకుమార్, ఉప సర్పంచ్ మహేష్, సర్దార్, ఠాగూర్, తిప్పనపెల్లి రవీందర్, కమలక్క, తాటి పార్వతిర్, కౌసల్య సుదర్శన్, మహేష్, నాగార్జున్ పాల్గొన్నారు.

## తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ పదవి కాలం పొడగింపు



**ప్రజాపక్షం/తొర్రూరు :** పీఏసీఎస్ తొర్రూరు చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ రావు పదవి కాలం పొడగిస్తున్నట్లు మహబూబాబాద్ డీసీఓ ఎన్.వెంకటేశ్వర్లు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యకలాపాలు నిరంతరాయంగా కొనసాగేందుకు, ప్రస్తుతం పని చేస్తున్న కమిటీ పదవీ కాలాన్ని ప్రభుత్వం తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పొడిస్తూ జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. మేనేజింగ్ కమిటీ పదవీ కాలం ముగియడంతో నియమించబడిన కమిటీపై హైకోర్టులో దాఖలైన వాదనల నేపథ్యంలో, కోర్టు ఇచ్చిన ఇంటిరిమ్ ఆదేశాల ప్రకారం ప్రస్తుతం కమిటీనే కొనసాగించాల్సిందిగా సూచించడంతో దానిని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారి తెలిపారు. తొర్రూరు పీఏసీఎస్ వ్యవహారాలు సక్రమంగా నడిపేందుకు కాకిరాల హరిప్రసాద్ రావు చైర్మన్గా కొనసాగుతుండగా కమిటీలో పదమూడు మంది సభ్యులు కొనసాగుతారు. ప్రభుత్వ నియంత్రణలో, రిజిస్ట్రార్ సూచనల మేరకు అన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కమిటీ కార్యకలాపాలపై దృష్టి సారించి రైతులకు సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. డీసీఓ ఇచ్చిన ఆదేశాలతో చైర్మెన్ కాకిరాల హరిప్రసాద రావు కార్యక్రమాలు కొనసాగిస్తుండటంతో గ్రామాల్లోని ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి అండ



### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝూన్సీరెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటూ అండగా నిలుస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝూన్సీరాజేందర్రెడ్డి అన్నారు. మండలంలోని నాంచారి మదూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాస్ తల్లి ఇమ్మడి భారతమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం పదవ రోజు కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, నాయకులు మిత్తింటి హరీశ్, వాంకుడోతు లాక్యానాయక్, ఉపేంద్ర, వివిధ గ్రామాల అధ్యక్షులు వెన్నెం సోమిరెడ్డి, వెంకట్రెడ్డి, దేవేందర్రాజు, మోకాటి వెంకన్న తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పిజి కళాశాల ఏర్పాటు




**ప్రజాపక్షం/తొర్రూరు :** జిల్లాలోనే రెండవ అతిపెద్ద కేంద్రమైన తొర్రూరు డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ పీజీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు అన్నారు. పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బన్ని అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో మధు మాట్లాడుతూ తొర్రూరులో పీజీ కళాశాల లేకపోవడంతో ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెళ్లే దారిలో వర్షం వస్తే బురదమయంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి.అమీర్, ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల కార్యదర్శి బోడపర్తి మహేశ్, మండల నాయకులు శృతి, సాయి, మహేశ్, అనిల్, యశ్వంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## డిసెంబర్‌లో పిడిఎస్‌యు 23వ రాష్ట్ర మహాసభలు




**ప్రజాపక్షం/కేయూక్యాంపస్:** పిడిఎస్‌యూ 23వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సుబేదారి ఆర్ట్స్ కాలేజ్ వద్ద వాల్ రైటింగ్‌ను పిడిఎస్‌యూ నాయకులు కార్యకర్తలు వాల్ రైటింగ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ మాజీ జిల్లా అధ్యక్షులు రాచర్ల బాలరాజు వాల్ రైటింగ్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ డిసెంబర్ 10,11,12 వ తేదీలలో విప్లవాల ఖిల్లా వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర 23వ పిడిఎస్ యు మహాసభలను విజయవంతం చేయాలని విద్యార్థి మేధావి వర్గాలను ఆయన కోరారు. ఈ సభల విజయవంతం కోసం ఆర్థికంగా హార్దికంగా సకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పిడిఎస్ యూ అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్, జిల్లా నాయకులు అజయ్, రాజేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని కిట్స్ వరంగల్ కేంద్ర గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన విజయవంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు వేదాంతం కృష్ణమాచార్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణమాచార్య మాట్లాడుతూ.. నేటి సాంకేతిక సమాచార సమాజంలో గ్రంథాలయాల ప్రాముఖ్యత, విద్యార్థులకు పఠన అలవాట్లు, పుస్తకాలు ప్రయోజనాన్ని గుర్తు చేశారు. అంతే కాకుండా పుస్తకాలు మనిషి వ్యక్తిత్వ వికాసానికి, ఆలోచనలకు, భవిష్యత్ దిశా నిర్దేశానికి బాటలు వేస్తాయన్నారు. విద్యార్థుల జీవితం ఆరోగ్యమయంగా మేరుగు పర్చేందుకు దోహదం చేస్తాయన్నారు. కళాశాల డీన్ అకాడమిక్ ప్రొఫెసర్ వేణుమాధవ్ మాట్లాడుతూ.. పుస్తక పఠనంతో విజ్ఞానం వికాసం కలుగుతుందన్నారు. లైబ్రేరియన్ డాక్టర్ ఇంధ్రసేనారెడ్డి మాట్లాడుతూ.. ఈ తరహా గ్రంథాలయ కార్యక్రమల వల్ల విద్యార్థుల్లో పుస్తక పఠన సంస్కృతి పెంచడమే కాకుండా జ్ఞాన ప్రపంచానికి మరింత దగ్గర చేయడం గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ రాజగోపాల్, డాక్టర్ శ్రీకాంత్ పబ్బ, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నర్సింహారెడ్డి, డాక్టర్ నిరంజన్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ బాలరాజు, లైబ్రరీ కమిటీ సభ్యులు, సిబ్బంది డాక్టర్ నిరంజన్, డాక్టర్ అరుణ్‌కుమార్, రాజు, ప్రకాష్, విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకుల కళాశాల ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ ప్రభాకరచారి పాల్గొన్నారు.

## వృద్ధులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత




**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** వయో వృద్ధులను మనందరం గౌరవించుకోవడం బాధ్యత అని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) వై.వి. గణేష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం( ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఓల్డర్ పెన్షనర్స్ )ను జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డీఆర్వో వై. వి.గణేష్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. వయో వృద్ధులను గౌరవించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమం కోసం డే కేర్ సెంటర్స్ ప్రారంభించడం జరిగిందన్నారు. నిరాదరణ గురవుతున్న వయోవృద్ధుల కొరకు ఓల్డేజ్ హోమ్స్ ఉన్నాయని, అలాగే తల్లి తండ్రులని పట్టించుకోని వారి పిల్లలపైన తల్లి తండ్రుల పోషణ, సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్డీవో ట్రిబ్యునల్ ద్వారా వయో వృద్ధులను పట్టించుకోని పిల్లల నుండి రూ. 10 వేల వరకు నెలవారి మెయింటెనెన్స్ ఖర్చులకు వయో వృద్ధులకు ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, అడిషనల్ డిఎంహెచ్ వో మదన్ మోహన్ రావు, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, సీడీపీఓలు విశ్వజ, స్వరూప, ఉమ, సూపర్వైజర్స్, ఎఫ్ ఆర్ వో రవికృష్ణ, ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ అనితా రెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్. ప్రవీణ్ కుమార్, డిజేబుల్ హాస్టల్ వార్డెన్ శ్వేత, ఉష, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తేజశ్వి, రజిత, రాజేష్, స్టాఫ్ నర్స్ సుమలత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ ప్రభాకర్‌రెడ్డి, రామమూర్తి, నర్సయ్య, నర్సింహులు, సమ్మయ్య, అసోసియేషన్ దేవాచారాజేందర్, పీఎల్ఎన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య ఫార్మసీ విభాగం నుండి గద్దె శృతికి పీహెచ్‌డీ డిగ్రీ ప్రదానం



**ప్రజాపక్షం/కేయూ9క్యాంపస్ :** మోయినాబాద్ మండలంలోని చైతన్య (డీమ్డ్ టూ బి యూనివర్సిటీ), హిమాయత్‌నగర్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఫార్మసీ విభాగానికి చెందిన గద్దె శ్రుతికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి హెచ్ డి) డిగ్రీని విశ్వవిద్యాలయం ప్రదానం చేసింది. శ్రుతి "ప్రాస్పెక్టివ్ అండ్ రెట్రోస్పెక్టివ్ స్టడీస్ ఆన్ డయాబెటిస్ మెల్లిటస్ పేషెంట్స్" అనే పరిశోధనా అంశంపై చేసిన థీసిస్ ద్వారా ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ పరిశోధనలో ఆమె ఆచార్య శంకరయ్య పులిగిళ్ల పర్యవేక్షణలో పనిచేశారు. ఆమె పరిశోధన డయాబెటిస్ రోగులపై ముందు చూపు, గత వైద్య సమాచారాన్ని సమన్వయం చేస్తూ చికిత్సా విధానాలు, ఆరోగ్య ఫలితాలు, జీవన ప్రమాణాలపై విశ్లేషణాత్మకంగా దృష్టి సారించింది. ఈ అధ్యయనం ఫార్మసీ రంగంలో వైద్య విధానాలను మెరుగుపరిచేందుకు ఉపయోగపడే విలువైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ డిగ్రీని చైతన్య యూనివర్సిటీ స్థాపకులు, చాన్సలర్ డాక్టర్. సి హెచ్.వి. పురుషోత్తం రెడ్డి అధికారికంగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఫార్మసీ రంగంలో పరిశోధన దేశ అభివృద్ధికి అత్యంత కీలకం. ఇది విశ్వవిద్యాలయానికి గర్వకారణం. విద్యా పరిశోధన సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని, ప్రజల ఆరోగ్యాభివృద్ధికి దోహదపడేలా ఉండాలని పేర్కొన్నారు. అలాగే ఆయన చైతన్య విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగం సమాజానికి అవసరమైన, సృజనాత్మకమైన పరిశోధనలను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్. సాత్విక రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. రవీందర్, డీన్ (రిసెర్చ్,డెవలప్మెంట్) ఆచార్య క్రిస్టఫర్, డీన్ (అడ్మినిస్ట్రేషన్) ఆచార్య ఎ. రాజు, డీన్ (ఫార్మసీ) డాక్టర్ జి. కుమారస్వామి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య బి. రాజేందర్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ,పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాగాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/పరకాల :** ఈనెల 17న పరకాల పట్టణంలోని కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్తీక మాస మహా రుద్రయాగ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ తెలిపింది. బుధవారం కుంకుమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కృతజ్ఞత సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలుకూరి రాజేశ్వరరావు, మహా రుద్రయాగ కమిటీ అధ్యక్షులు ఎర్రం లక్ష్మణ్ తో పాటు పరకాల ఆర్డిఓ నారాయణ ,పరకాల ఏసీపీ సతీష్ బాబు ,తాసిల్దార్ విజయలక్ష్మి తో పాటు డాక్టర్ స్వాతి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడారు. మొదట ఈ కార్యక్రమ విజయవంతం పట్ల ఎంతో మంది ఎన్నో రకాలుగా భయభ్రాంతులను కలిగించారని వారు అన్నారు. అయినప్పటికీ పనిలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని చేయకుండా నెల రోజులుగా అందరం కష్టపడి వివిధ శాఖల సహకారంతో విజయవంతం చేసినట్లు పేర్కొన్నారు.పోలీసు , రెవెన్యూ , విద్యుత్ శాఖ , పరకాల మున్సిపాలిటీ ,అగ్నిమాపక శాఖ ఇలాంటి ఎన్నో శాఖలు కలిసి పనిచేయడం వల్లే మహా రుద్ర యాగం విజయవంతం అయిందన్నారు.ముఖ్యంగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారంతో దాతల సహకారంతో విజయవంతం చేయడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం కలిసి పని చేస్తే ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావని రోజువైందన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులతో పాటు ఆనాటి కార్యక్రమంలో హాజరైన వేద పండితులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మిన మెడికల్ షాప్‌కు నోటీసులు



**ప్రజాపక్షం/వరంగల్‌క్రైమ్:** వరంగల్ పోలీస్ కమిషనరే ట్ డ్రగ్ కంట్రోల్ టీం అందించిన సమాచారం మేరకు, సహాయ సంచాలకులు రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు హ నుమకొండ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ జె. కిరణ్ కుమార్ హ సన్‌పర్తి లోని పలు షాపులను తనిఖీలు నిర్వహించారు. ఈ తని కీల్లలో భాగంగా సాయి వినాయక మెడికల్ షాప్ లో విశిష్టతనిఖీలు చేయగా అలవాటు కలిగించే, హెచ్ వ న్ డ్రగ్స్ ని డ్రగ్స్ యొక్క అమ్మకము, కొనుగోలు బిల్లుల ను తనిఖీలు నిర్వహించి తాకీదులు జారీ చేయడానికి రి క మండేషన్ చేసినారు. ఇట్టి తనిఖీలలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ శివకేశవులు, పూర్ణచందర్ యాంటీ డ్రగ్స్ కంట్రోల్ కంట్రోల్ వింగ్, ఎస్సై కళ్యాణ్ కుమార్ కేయూ పోలీస్ స్టే షన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిరణ్ కు మార్ మాట్లాడుతూ మత్తు కలిగించే మందులు మరియు హెచ్ వన్ డ్రగ్స్ ని ప్రెస్క్రిప్షన్ లేకుండా రాదని కెమిస్టీల ను హెచ్చరించారు.ఎవరైనా డిస్క్రిప్షన్ లేకుండా అమ్మితే వారిపై డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ ఆక్ట్ 1940 రూల్ 45 ఆధారంగా చర్యలు తీసుకుంటారని హెచ్చరి ంచారు.

## ఐనవోలులో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కేంద్రంలోని బుదవారం దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షలు సమ్మెట మహేష్ గౌడౌ ఆధ్వర్యంలో ఐనవోలు మండల కేంద్రలోని నంది విగ్రహం సెంటర్ వద్ద ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరమ్మ దేశంలో పేదరిక నిర్మూలన కోసం ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. కాంటెస్ట్ జెడ్పిటిసి శ్రీ పోల్లపల్లి బుచ్చిరెడ్డి, కట్కూరి స్వామి అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్ మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాకార సాంబయ్య, తదితరులు పాల్గోన్నారు.



వర్ధన్నపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యం, టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్ అధ్యర్యంలో బుదవారం ఇందిరా గాంధీ 108వ జయంతి ఉ త్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చై ర్మన్ నరుకుడు వెంకటయ్య, సినియర్ నాయకులు పోషాల వెం కన్న గౌడౌ, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షులరాలు మరుపట్ల అరుణ, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకం తం, తదితరులు పాల్గోన్నారు.



## బంద్ అనంతరం ఏనుమాములకు పత్తిని తీసుకొచ్చిన రైతులు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** రెండు రోజుల బంద్ అనంతరం వ్యాపారులు బుధవారం నుంచి తిరిగి ఏనుమాముల మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు ప్రారంభించారు. వరుసగా రెండు రోజులు పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో బుధవారం మార్కెట్ కు అతితక్కువ సంఖ్యలో పత్తి తీసుకొచ్చారు. గురువారం అమావాస్య శుక్రవారం అనంతరం రెండు రోజులు శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో రైతులు పెద్దగా పత్తి తీసుకురాలేదు.బుధవారం వచ్చిన పత్తిలో కొంత సీసీఐ కొనుగోలు చేయగా, మరికొంత పత్తిని ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేశారు. వ్యాపారులు క్వింటాల్‌కు మద్దతు ధర రూ.8100 ఉండగా, కేవలం రూ.4400 కి కొనుగోలు చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యాపారులు క్వింటాల్ పత్తిని రూ.4000 నుంచి రూ.6900 లోపే మెజారిటీ పత్తిని కొనుగోలు చేశారు. పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉందని, అతి తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు రైతులు చెబుతున్నారు. మొదటి నుంచి కూడా ప్రైవేట్ వ్యాపారులు రకరకాల కారణాలు చూపిస్తూ రైతుల నుంచి తక్కువ ధరకే కొనుగోలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు. మరోవైపున సీసీఐ కొనాల్సిన పత్తిని పూర్తిస్థాయిలో కొనకపోవడంతో రైతులు అతి తక్కువ ధరకే ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్నారు.

## రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించిన ఎస్ఐ

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** ఎల్కతుర్తి మండలం లోని జీలుగుల, జగన్నాతపూర్ గ్రామాల నుండి పలు గ్రామాలకు వెళ్లే రోడ్ల కు మూల మలుపు వద్ద రోడ్డు కి ఇరువైపులా పెరిగి ప్రమాదకరంగ మారాయని గుర్తించి చెట్ల పొదలని ఎస్సై ఎల్కతుర్తి తన సిబ్బంది తో వెళ్లి జేసీబీ తో తొలగించారు. ఇలాంటి మంచి పనిని గమనించిన ఇరు గ్రామాల ప్రజలు ఎల్కతుర్తి పోలీస్ లకు అభినందనలు తెలిపి, హర్షం వ్యక్తం చేసినారు.ఈ కార్యక్రమం లో హెడ్ కాన్స్టేబుల్ సారంగఫణి,కాన్స్టేబుల్ భాస్కర్ రెడ్డి, హోమ్ గార్డ్ శ్రీధర్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొని దేవరుప్పుల మండలానికి చెందిన 17 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, రామచంద్రు నాయక్, మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

**ప్రజాపక్షం/పాలకుర్తి :** మండలంలో ఇటీవల మృతి చెందిన బాధిత కటుంబాలను ఆదుకుంటామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లరాయిని తొర్రూర్ గ్రామానికి చెందిన రాజయ్య, దేవయ్య పాలకుర్తి గ్రామానికి చెందిన రహమత్ బి లక్ష్మి నారాయణ పురం గ్రామానికి చెందిన రమేష్, ఉప్పలయ్య, సోమ నారాయణ కుటుంబాలను ఝాన్సిరెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్యపడొద్దని అందరినీ ఆదుకుంటామన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులున్నారు.



## ఇందిరాగాంధీ జయంతి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టి మండల ఇంచార్జి హరిబాబు గౌడ్, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మహ్మద్ మసూద్ ఆద్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ భారత దేశంలో పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. భూమి లేని పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మదేనన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, రాములు, ఎల్లారెడ్డి,రామకృష్ణ, రమేష్, కరుణాకర్ రెడ్డి, పాషా, రమేష్ రెడ్డి, రాజయ్య, రమేష్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వానికి అండగా నిలవాలి
### ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** అణగారిన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో భాస్కర్ గడ్డలు నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బుధవారం భూపాలపల్లి ఇల్లందు క్లబ్ హౌస్ లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి 408 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.

లబ్ధిదారులకు డ్రా పద్ధతిన అపార్ట్ మెంట్ లో గదులు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, పేదల కష్టమే వృత్తి, నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా నిత్యం 18 గంటలు పనిచేస్తున్నానన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ కట్టించినా పేదలకు పంచలేక పోయిందని, ఇండ్లు అన్ని శిథిలావస్తకు చేరుకున్నాయని, ఎన్ని అడ్డంకులు ఏదురైనా, త్వరలో ఎన్నికలు ఉన్నా వ్యతిరేకత వస్తుందని తెలిసి కూడా ప్రజలకు సొంతింటి కలలు సహకారం చేసేందుకు అర్హులకు డబుల్ బెడ్ రూమ్ లు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణంలో కట్టుబడి ఉందని అన్నారు.ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతానన్నారు. నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండి ఆశీర్వదించాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తుందని, కోటి మంది కోటీశ్వరులు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. డబుల్ బెడ్ రూమ్ రాని వారు నిరాశ చెందవద్దని, ఇప్పటికే అన్ని వార్డుల్లో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో నియోజకవర్గానికి మరో 20వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తీసుకువచ్చి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి నిరుపేద సొంతింటి కల సాకారం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, హౌసింగ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య, పిప్పాల రాజేందర్, అప్పం కిషన్, దాట్ల శ్రీనివాస్, క్యాతరాజు సాంబమూర్తి, ముంజల రవీందర్, కురిమిళ్ళ శ్రీనివాస్, తోట రంజిత్, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు



**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం వన భోజనాలు కమలాపురం ఇంటెక్ వెల్ వద్ద గోదావరి నది ఒడ్డున ఘనంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా మండలంలో ఆర్య వైశ్య కుటుంబం సభ్యులు నవంబర్ నెలలో అందరూ బాగుండాలి అందులో ఆర్య వైశ్యలు ఉండాలి అని కోరుకొని పచ్చని చెట్ల మధ్య వన భోజనాలు చేయడం అందరు ఆరోగ్యంగా ఉండాలని కోరుకోవడం అందరి అదృష్టం ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి కుటుంబ సమేతంగా విచ్చేసి ఆట పాటలతో అలరించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధంశెట్టి వైకుంతం గౌరవ అధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణమూర్తి, సిద్ధంశెట్టి లక్ష్మనరావు, మండల అధ్యక్షులు సిద్ధంశెట్టి కనకారావు, ప్రధాన కార్యదర్శి అనంత్తుల రవి, కోశాధికారి సింగిరికొండ శ్రీను, నేరెళ్ల బతుకయ్య, నర్సయ్య, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

## మహిళల ఉన్నతి... తెలంగాణ ప్రగతి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మహిళల ఉన్నతి... తెలంగాణ ప్రగతి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పైన సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళల సమాఖ్య సభ్యులతో సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకాటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ వీసీలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమార్, బెన్షాలోమ్, ఏపీడీ నూరొద్దీన్, డీపీఎంలు, ఏపీఎంలు, జిల్లా, మండల సమాఖ్య అధ్యక్షులు, పాల్గొన్నారు.

## అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు

### ఎస్ఐ టివిఆర్ సూరి

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలం కమలాపురం గ్రామంలో బుధవారం కొంత మంది వివిధ గ్రామాల నుండి వచ్చి ఆసంఘిక చర్యలు పేకాట ఆడుతుండగా పక్కా సమాచారం తో ఎస్ఐ టివిఆర్ సూరి ఆధ్వర్యంలో పోలీస్ శాఖ తనిఖీలలో భాగంగా పేకాట శిబిరం పై దాడి చేయగా గుగ్గిళ్ల సామెల్ భూక్య ఈశ్వర్, మామిడి అనిల్ , ఎండి యాకుబ్, కమలాపురం గ్రామం ఎండీ అజ్మత్ పాషా, ఏటూరునాగారం అను వ్యక్తులను అరెస్ట్ చేయగా వీరి వద్దా నుండి 6810 రూపాయలు 103 ప్లేయింగ్ కార్డ్‌లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ టివిఆర్ సూరి తెలిపారు.

## భారత ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** పేదల అభ్యుదయం, దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కొనియాడారు. బుధవారం ఆ మహనీయురాలి జయంతి సందర్భంగా భూపాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో



నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## నరసింహుడి సన్నిధిలో సర్వే సత్యనారాయణ



**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీ హేమాచల శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానంలో బుధవారం రోజున శ్రీ స్వామి వారిని మాజి కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ దర్శించుకున్నారు. ముందుగా వారికీ ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ స్వాగతం పలికారు. తరువాత వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత వివరించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రలు తీర్థప్రసాదాలు అందచేసారు.

## సొంతింటి కలకు సవాలక్ష ఇబ్బందులు

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** పేదవాడి సొంతింటి కలకు సవాలక్ష ఇబ్బందులె ఏర్పడుతున్నాయని మండలవ్యాప్తంగా చర్చలు సాగుతున్నాయి.పెరిగిన ధరలతో పూదవాడు సొంతింటికల సాకారం చేసుకోడం సవాలుగా మారింది. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానిక శ్రీకారం చుట్టింది.ఇందులో భాగంగా పేదలకు ఇళ్లు మంజూరు చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించింది.దీంతో లబ్దిదారులు ఉత్సాహంతో ఇళ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టారు.ఇదే అదునుగా భావించిన కొందరు ఇంటి నిర్మాణానికి అవసరమయ్యో సామాగ్రి ధరలను పెంచారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అందించే 5 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొవడం ఎలా అంటూ లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు.పలు రకాల సామాగ్రి పై జిఎస్టీ తగ్గి ధరలు తగ్గినా వ్యాపారులు నామమాత్రంగా తగ్గించి వారి లెక్కల్లో వ్యత్యాసం రాకుండా జాగ్రత్తలు పడుతుండడంతో పేదవాడి సొతింటి కలను సాకారం చేసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని లబ్దిదారులు పేర్కొంటున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలనే ఆదేశాలను దృష్టిలోపెట్టుకుని అందివచ్చిన అవకాశాన్ని పద్వినియోగం చేసుకోవాలనే సంకల్పంతో నడుస్తున్న పలు రకాల వ్యవహారాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఆధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో దృష్టి సారించి లబ్దిదారులకు ఇంటినిర్మాణ వ్యయ భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని లబ్దిదారులు కోరుతున్నారు.

## కమ్మరిగూడెం గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవనం నిర్మించాలి

### జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర



**ప్రజాపక్షం/నూగురు వెంకటాపురం :** వెంకటాపురం మండలం కమ్మరిగూడెం గ్రామంలో నూతన అంగన్వాడి భవనం నిర్మించాలని జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని కమ్మరిగూడెం గ్రామంలో జి.ఎస్.పి ముఖ్య కార్యకర్తల సమావేశం నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ బెస్త గూడెం గ్రామపంచాయతీ కమ్మరిగూడెం గ్రామంలో అంగనవాడి నూతన భవనం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్న పిల్లలకు అంగనవాడి భవనం లేక చిన్నారులు చాలా ఇబ్బంది పడుతున్నారని అద్దె రూములో చిన్న పిల్లలకు బాలింతలకు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ వెంటనే స్పందించి నూతన అంగన్వాడి కేంద్రాన్ని నిర్మించాలని ములుగు జిల్లా జిల్లా కలెక్టర్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను.ఈ సందర్భంగా కోరారు.అలాగే బెస్త గూడెం అంగన్వాడి కేంద్రాన్ని మరమ్మతులు చేయాలని ఆయన కోరారు. బెస్త గూడెం అంగనవాడి భవనం అంతా భవనాని మరమ్మతులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో అంగనవాడి కేంద్రాలు లేక అనేక రకములుగా చిన్నారులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాగరాజు అనీల్ వంశి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం రోజున దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ దేశంలో గరీబీ హటావో అని దేశంలో బీద ప్రజలు ఉండద్దని చూసిన తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీని కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొమ్మాట సొమ్మ బాబు, సత్యనారాయణ రెడ్డి, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, సిద్దా గౌడ్, మోహన్ రెడ్డి, బన్నీ గౌడ్, ఎదుగని అంజయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు







**ప్రజాపక్షం/నెక్కొండ:**దేశ అభివృద్ధికి అంకితభావంతో సేవలందించిన ఉక్కు మహిళ జయంతి శుభస్మరణ భారత రాజకీయ రంగంలో అపూర్వమైన ధైర్యం, దూరదృష్టితో గుర్తింపు పొందిన మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి బుధవారం దేశవ్యాప్తంగా సందర్శనలు, స్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న దేశ ప్రజలు ఈ సందర్భంగా నెక్కొండ మండలంలో పార్టీ ముఖ్య నాయకుడు టిపిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్‌లు మాట్లాడుతూ సమైక్యత, భద్రత, వ్యవసాయ విప్లవాన్ని తెచ్చిన నిర్ణయాలు, పేదల కోసం ప్రారంభించిన సంక్షేమ పథకాలతో ఆమె ప్రజాదరణ పొందారని ప్రత్యేకించి గ్రీన్ రివల్యూషన్, బ్యాంకుల జాతీయకరణ, పేదల కోసం గరీబి హటావో నినాదం వంటి కార్యక్రమాలు భారత అభివృద్ధికి పునాది వేశాయి. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఇందిరాగాంధీ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటిస్తూ, ఆమె దేశ సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి సాయి కృష్ణ, కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, కొల్లు వెంకట సుబ్బారెడ్డి, కుసుమ చెన్న కేశవులు, మెరుగు విజయ్, చల్లా శ్రీపాల్ రెడ్డి, చల్ల పాపిరెడ్డి, గంధం సుధాకర్, ఈదునూరి ప్రభాకర్, మహమ్మద్ అన్వర్, షబ్బీర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్

**ప్రజాపక్షం/నర్సంపేట:** గరీబీ హటావో నినాదంతో పేదరికారాన్ని నిర్మూలించిన ఉక్కుమహిళా, మొట్ట మొదటి భారత మహిళా ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ అని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అన్నారు. భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని బుధవారం నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబిసి అధ్యక్షులు ఓర్సు తిరుపతి, వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నాయకులు దేవండ్ల రాంబాబు, ముత్తినేని వెంకన్న, ధోని కీర్తన, కొల్లూరి మధుకర్, మసూద్ భాయ్, ఇస్లావత్ పద్మా బాయ్, నూనె పద్మ, ఓర్సు సాంబయ్య, గిరగాని రమేష్, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, రంజిత్, బిట్ల మనోహర్, హసిన, లక్ష్మి, రమేష్, రావు, గండి గిరి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని, భారతరత్న, భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మచ్చ రమేశ్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో షేక్ రఫీక్, మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య నాయక్, మహిళా నాయకురాలు వనజారాణి, ఎండీ ఫిరోజ్, రమానాయక్, ఎండీ గౌస్ ఖాన్, నర్సింహామూర్తి, మైనార్టీ మండలాధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, చెవ్వు కాశీనాథం, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తొర్రూరు :**మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమ ంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగా ని సోమయ్య, సీనియర్ నాయకులు చాపల బాపురె డ్డి, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, నాయకులు భూ సాని రాము, నర్కూటి గజానంద్, వెంకట్‌రెడ్డి, దేవే ందర్‌రాజు, సహదేవ్, తోట అశోక్, మహేశ్ యాదవ్, ప రశురాములు, గిరిధర్, అన్వేష్, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**ప్రజాపక్షం/గజ్వేల్ :** అన్నదాతలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందుతున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గజ్వేల్ పరిధిలోని వివిధ కాటన్ మిల్లులను సందర్శించడంతోపాటు అన్నదాతల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియోద్దీన్ లతో కలిసి ఆయన మాట్లాడారు. ఆరుగాలం కష్టించి పండించిన పత్తి, వరి ధాన్యం కొనుగోలులో రైతులను అధికారులు వేధిస్తుండగా, తేమ పేరుతో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గంలో 40 వేల ఎకరాలలో పత్తి పంట సాగు చేయగా, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో వారు ఆర్థికంగా నష్టపోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడంతో అన్నదాతలు తీవ్ర సమస్య ఎదుర్కొగా, కష్టించి పండించిన పంటకు ధర లేకపోవడం, వివిధ కొర్రీలు సాకుగా చూపుతో కొనుగోలులో అలసత్వం ప్రదర్శిస్తుండడం రైతుల పాలిట శాపంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు, పేదల సమస్యలు పరిష్కరించాల్సిన సీఎం రేవంత్ రెడ్డి అవేమి పట్టించుకోకుండా కేసిఆర్ కుటుంబం లక్ష్యంగా విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతున్నట్లు విమర్శించారు. అయితే సిసిఐ ఒక్కో రైతు నుండి ఏడు క్వింటాళ్లు మాత్రమే పత్తిని కొనుగోలు చేస్తామని చెప్పడం ఎంత మాత్రం సహించేది లేదని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండగా, తిరిగి ఆయన పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. ఆంక్షలు సడలించి రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయని పక్షంలో స్థానిక యంత్రాంగానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని, అలాగే గజ్వేల్ లో మంత్రి వివేక్ వెంకటస్వామి వివిధ పథకాలకు శంకుస్థాపన చేయడం అత్త




సొమ్ము అల్లుడు దానం చేసినట్లుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, నేతలు విరాసత్ అలీ, దయాకర్ రెడ్డి, అశోక్, ఉప్పల మెట్టయ్య, దుర్గాప్రసాద్, కనకయ్య, మల్లేశం, శ్రీధర్, గంగిశెట్టి రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, బొగ్గుల చందు, అహ్మద్ రజనీ కాంత్, లక్ష్మణరావు, భాస్కర్, దయానంద్ రెడ్డి, రఘుపతి రెడ్డి, ప్రవీణ్, పర్వేజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పంటల కొనుగోళ్లపై విస్తృత సమీక్ష

**ప్రజాపక్షం/సంగారెడ్డి:** జిల్లాలో పంటల కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య 202526 సీజన్‌లో పత్తి దాన్యం తదితర పంటల కొనుగోళ్లను పారదర్శకంగా రైతులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబందిత అదికారులతో విడివిడిగా సమీక్షలు నిర్వహించారు. బుదవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంల్లో పౌరసరఫరాల శాఖ సహకార శాఖ వ్యవసాయ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 202526 సీజన్ పత్తి సాగు దిగుబడి పై సమగ్ర అంచనా ప్రకారం పత్తి కొనుగోలు సజావుగా జరిగేలా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరు మార్కెటింగ్ యార్డుల పరిధిలోని 24 జిన్నింగ్ మిల్లుల నుండి సీపీఐ ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. పత్తి అమ్మకానికి ఆదార్ ప్రామాణికత తప్పని సరి అని చెల్లింపులు రైతుల ఆదార్‌తో అనుసందానం చేసిన బ్యాంకు ఖాతాలలోనే జమ అవుతాయని తెలిపారు. జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి యంత్రాలు వసతులు భద్రత ప్రమాణాలు సరిగా ఉన్నయో లీగల్ మెట్రాలజీ శాఖ పర్యవేక్షణలో పరిశీలించాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అధికారులు మిల్లులను సందర్శించి భద్రత సూచనలు ఇవ్వాలని సూచించారు. 202526 ఖరీఫ్ సీజన్‌లో దాన్యం కొనుగోళ్లకు సంబందించిన ఏర్పాట్లను కూడా సమీక్షించారు. జిల్లాలో 216 దాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాలకు అవసరమైన సాంకేతిక పరికరాలు,ప్యాడీక్లీనర్లు తార్పాలిన్లు మాచట్ మిషన్లు గన్ని సంచులు లారీలు సిద్దంగా ఉండాలని ఆదేశించారు. పిపీసి సెంటర్ ఇన్‌చార్జీలు కొనుగోలు వివరాలు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మిల్లర్లు దాన్యాన్ని వెంటనే స్వీకరించి కొనుగోలు వివరాలు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మిల్లర్లు దాన్యాన్ని వెంటనే స్వీకరించి ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం ప్రదర్శించే అదికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటార్మెట్‌లో ఉన్న నిర్దిష్ట రైస్ మిల్లర్లకే పిపిసి సెంటర్ నిర్వాహకులు దాన్యం పంపాలన్నారు. జిల్లాలో ఇప్పటికే సోయా చిక్కుడు 7 మొక్కజొన్న 9కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని కలెక్టర్ తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అన్ని పంటల కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఇబ్బందుల్లేకుండా పంట కొనుగోళ్లు జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరా శాఖ బాలసరోజ డిఏం సివిల్ సప్లై అందాస్ రాజేశ్వర్ సహకార శాఖ అదికారి కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ జహీరాబాద్ ఆర్‌డిఓ దేవుజా నిమ్జ్ ప్రత్యేక అధికారిని విశాలాక్షి, మార్కెటింగ్ శాఖ అదికారులు సంబందిత శాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ దుకాణాలను తొలగించాలని పాదాచారులు ఆరోపణ

**ప్రజాపక్షం/హత్నూర:**హత్నూర మండలం కాసాల ,దౌల్తాబాద్ ప్రధాన రహదారిపై అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని కాసాల గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న గతంలోనే హెచ్చరించి నోటీసులు జారీ చేసిన దుకాణాలను మాత్రం తీసివేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ దుకాణాలు ఏర్పాటు చేయడం వలన వచ్చిపోయే వాహనదారులకు ,బస్సులకు పాదాచారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. దుకాణాలను అక్రమంగా ఏర్పాటు చేసుకోవడమే కాకుండా వాటి ముందు స్టాండ్లను బండ్లను నిలి పాదా చారులకు నడవ రాకుండా ఇబ్బంది కరంగా మారాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పలుమార్లు అర్ అండ్ బి అదికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి హెచ్చరించినా పలితం లేకవపోడంతో పాదాచారులు తీవ్ర అందోళనకు గురవుతున్నారు. ఈరోజు హత్నూర ఎస్సైశ్రీదర్‌రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు అక్రమంగా రోడ్డుపై వేసిన దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. వారం రోజుల్లోపు రోడ్డుపై వేసిన అక్రమ దుకాణాలను తీసివేయకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారుహెచ్చరించారు. ఈ సందర్బంగా కాసాల గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కొరగా ఈ విషయమై గతంలోనే ఆర్‌అండ్ బి అధికారులు ఎంక్వయిరీ నిర్వహించి రోడ్డుపై వేసినదుకాణాలను వెంటనే తొలగించాలని వారిని హెచ్చరించిన ఇప్పట వరకు దుకాణ సముదాయాన్ని తీసివేయలేదని ఆమె తెలిపారు. అలాగే వారికి గ్రామ పంచాయతీ నుండి నోటీసులు కూడా జారీ చేసిన ఫలితం లేకుండా పోయిందని గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్ప తెలిపారు.

సిబ్బంది వెల్ఫేర్ లో ముందు ఉంటాం

# పోలీసుల ఇంటి వద్దకే గ్యాస్ సిలిండర్ పంపిణీ సౌకర్యం

## జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి:**సంగారెడ్డి పోలీసు కార్యాలయంలో గ్యాస్ సిలిండర్ పంపిణి ఆటోను ను జిల్లా ఎస్పీ పరితోష ఫంకజ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ జిల్లా ప్రజల రక్షణలో నిమగ్నమయ్యే సిబ్బంది వెల్ఫేర్ మా బాద్యత అని సిబ్బంది సౌకర్యార్థం గ్యాస్ సిలిండర్‌ను ఆటో ద్వారా ఇంటింటికి పంఫిణి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఎస్పీ అన్నారు. సిలిండర్ అవసరమున్న సిబ్బంది ఆన్‌లైన్ ద్వారా గాని, గ్యాస్ బుకింగ్ నెంబర్‌కు మిస్ కాల్ ద్వారా గాని గ్యాస్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. బుకింగ్ చేసిన తరువాత రెండు రోజుల కాల వ్యవదికలో పోలీసు విభాగంచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసి గ్రీన్ ఆటో (ఎలక్ట్రిక్) ద్వారా గ్యాస్ సిలిండర్‌ను గృహద్వారం వద్దకు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈప్రత్యేక సౌకర్యాం సిబ్బందికి సులభమైన వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావు,ఎఆర్‌డిఎస్పీ నరేందర్, డిఎస్పీ లు సత్యయ్య గౌడ్, ప్రబాకర్ సైదా నాయక్, ఆర్‌ఐలు రామారావు , రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయంలో ముగ్గులు, మెహిందీ పోటీ నిర్వహణ



**ప్రజాపక్షం/సంగారెడ్డి:**జిల్లా గ్రంథాలయ సంస్థ సంగారెడ్డి యందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ రోజు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంజయ్య ,కార్యదర్శి సి వసుందర ఆధ్వర్యంలో నేడు గ్రంథాలయంలో ముగ్గులు, మేహింది పోటీ నిర్వహించడం జరిగింది. వివిధ కళాశాల పాఠశాల పెద్ద సంఖ్యలో విద్యార్థినులు హాజరయ్యారు. స్వర్గీయ ఇందిరా గాంధీజయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పంచారు. పోటీలో సీనియర్ జూనియర్‌స్థాయిలలో హాజరైన విద్యార్థులు వారి ప్రతిభను ముగ్గుల మేహింది పోటీలో ప్రదర్శించారు. అనంతరం న్యాయ నిర్ణేతలచేవిజేతలకు దశల వారీగా నిర్ణయించబడింది. వారం రోజల పాటు చేపట్టిన జాతీయ గ్రంథాలవారోత్సవములు వివిదపోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రదానం రేపు ముగింపు రోజున ఉదయం బహుమతి ప్రదానం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కళాశాల ,పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ గీత

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2024.25 వ ఆర్థిక సంవత్సరంలో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గీత హాజరు రిజిస్టర్ క్యాష్ బుక్స్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో ఎలాంటి తప్పిదాలు లేవన్నారు. ఆమె మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పు అన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు ఎన్ఆర్ఈజీఎస్ టీఏలతో మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి, సూపర్డెంట్ చంద్రశేఖర్, ఎంపిఓ లింగప్ప, ఏపీవో సుధాకర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల కోసం వినతి పత్రం అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం మండల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని స్థానిక తాహసిల్దార్ శ్రీనివాస్ కు మండల విలేకరులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా వార్తలు రాస్తూ గత 10 సంవత్సరాల నుండి పత్రికా రంగంలో పనిచేస్తున్న రిపోర్టర్లకు ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లు ఇప్పించడంలో గత ప్రభుత్వం పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదు. గత నెల రోజుల క్రితం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మండల రిపోర్టర్లకు ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు లెటర్ అందించడం జరిగింది. ఇప్పటివరకు కలెక్టర్ స్పందించడం లేదని రిపోర్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నిజాంపేట మండల రిపోర్టర్లకు ఇండ్ల స్థలాల పట్టాలను ఇప్పించాలని రిపోర్టర్లు జిల్లా అధికారులను వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోటర్ బండారి చంద్రయ్య, ప్రజాపక్షం రిపోర్టర్ దుబాసి సంజీవ్, ఆంధ్రప్రభ రిపోర్టర్ చంద్రకాంత్‌గౌడ్, వి6 వెలుగు రిపోర్టర్ పెద్ద బోయిన స్వామి, పాల్గొన్నారు.

## కాలభైరవుడికి ప్రత్యేక అభిషేకాలు

### వైభవంగా కార్తీక మాస ప్రత్యేక వెలుగులు

**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్రంలో కార్తీకమాస పర్వదిన పూజలు నిర్వహిస్తుండగా, బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు ఆధ్వర్యంలో శ్రీ కాలభైరవుడికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల అభిషేకాలు చేపట్టారు. అనంతరం మహిళలు కార్తీక వెలుగులు వెలిగించి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు, తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

# లైట్లు పెట్టేందుకు 2 నెలలు పడుతుందా?

### మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్ రావు




**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్న రైల్వే స్టేషన్ నుంచి ధ్యాన్ చంద్ చౌరస్తా వరకు అంధకారం ఉందని స్థానిక ప్రజలు రెండు నెలల క్రితం తమ దృష్టికి తీసుకొచ్చారని స్థానిక మున్సిపల్ కమిషనర్ ను లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించిన ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని మెదక్ మున్సిపల్ కమిషనర్,అధికారులపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ప్రజల కోసం పనిచేయాలని నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. స్థానిక రాందాస్ చౌరస్తా నుంచి దాయిర రోడ్డు పనులు చేపట్టేందుకు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కమిషనర్ ప్రశ్నించారు. చేగుంటలో అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం సౌత్ సెంట్రల్ రైల్వే అనుమతులు మంజూరు చేస్తూ లేఖ రాసిందని సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ప్రణాళికలు తయారు చేయాలని బ్రిడ్జ్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఆర్అండ్ బిఏఈ కి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ ) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమక్షంలో జరిగింది. ఈ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. డిఆర్ఓ భుజంగరావు, డిఆర్డిఓ శ్రీనివాసరావు,జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల ప్రగతి, పథకాల అమలులో ఎదురయ్యే సమస్యలు, వీటి పరిష్కారం, బడ్జెట్ వినియోగం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, నిధుల వినియోగం తదితర అంశాలను ఎంపీ సమీక్షించారు. జిల్లాలో అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర పథకాలు వ్యవసాయ, విద్య, ఆర్ అండ్ బి, పీఎంఏవై, జాతీయ గ్రామీణ జీవనోపాధి , రహదారి అభివృద్ధి, ఇతర సంక్షేమ పథకాలు ఎంపీ అధికారులను సమర్థవంతమైన అమలు, ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా కార్యక్రమాలు తీర్చిదిద్దాలని రఘునందన్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నాయకులు నాయని ప్రసాద్, విజయ్ కుమార్,రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

### గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**ప్రజాపక్షం/గజ్వేల్ :** దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధాని ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. దివంగత ఇందిరా గాంధీ జయంతి వేడుకలు గజ్వేల్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతోపాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మండల పార్టీ బాధ్యులు సుఖేందర్ రెడ్డి, మజీద్ కమిటీ చైర్మన్ మతిన్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీల కుటుంబం ఎనలేని సేవలందించగా, రాజకీయ లబ్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ చరిత్రను తప్పుదోవ పట్టిస్తూ పబ్బం గడుపుతున్నట్లు ఎద్దేవా చేశారు. ముఖ్యంగా దివంగత ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీల సేవలు దేశ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని, దేశ ప్రజల సంక్షేమం కోసం దీర్ఘకాలిక ప్రయోజనాలు ఆశించి పెద్ద పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిన ఘనత వారికే దక్కుతుందని స్పష్టం చేశారు. దేశ స్వాతంత్ర్య సమయంలో బిజెపి అసలు పుట్టనేలేదని, అలాంటి ఆ పార్టీ నేతలు దేశంలో మతతత్వాన్ని ప్రోత్సహిస్తూ కులాలు, మతాలు, ప్రాంతాలు, వర్గాలుగా విభజించి ప్రజల మధ్య చిచ్చు రేపుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే దివంగత ఇందిర అత్యంత శక్తివంతమైన మహిళగా గుర్తింపు పొందారని, అంతేగాకుండా శత్రువు దేశాలను గడగడలాడించిన ఆమె గణ చరిత్ర ఎవరు కాదనలేని సత్యమని తెలిపారు. ప్రధాని వాజ్‌పేయి లాంటి బీజేపీ అగ్ర నేతలు ఇందిరాగాంధీ పోరాట పటిమ, సేవలను గుర్తించి ఉక్కు మహిళగా ప్రశంసలందుకున్నట్లు చెప్పారు. గరిబీ హఠావో, బ్యాంకుల జాతీయకరణ, 20 సూత్రాల పథకం, రాజభరణాల రద్దు తదితర అమలుతో పేదల జీవితాలలో ఆమె వెలుగులు నింపినట్లు పేర్కొన్నారు. అద్భుతమైన పాలనతో ప్రపంచ దేశాల మన్ననలు పొందిన దివంగత ఇందిర నేటితరం యువతకు ఆదర్శమని, అలాగే దేశ ప్రజలతో ఆ కుటుంబానికి విడదీయరాని బంధం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు కుంట్ల లక్ష్మారెడ్డి అజార్, గాడిపల్లి శ్రీనివాస్, రేగొండ, జహీర్, శేఖర్ గుప్త, గుండు లక్ష్మణ్, శివులు, అరుణ్, అజీమ్, షమీర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడలకు...గజ్వేల్ క్రీడాకారుల ఎంపిక

### సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ నేతలు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ ఫుట్బాల్ అసోసియేషన్ నుండి పట్టణానికి చెందిన ఎర్రవాడ హర్ష వర్ధన్, కుమ్మరి సాయి జాతీయ క్రీడలకు ఎంపిక కాగా, బుధవారం వారిని గజ్వేల్ లో కేసీఆర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహించినట్లు గుర్తు చేశారు. అంతేగాకుండా వివిధ రకాల రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించి గజ్వేల్ కు వన్నె తేగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల పట్ల నిర్లక్ష్యం చేస్తూందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల పట్ల చిన్నచూపు చూస్తుందని తెలిపారు. స్థానిక క్రీడాకారులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగి ఈ ప్రాంతానికి మంచి పేరు తెచ్చి పెట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, వైస్ చైర్మన్ జకియోద్దీన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు నవాజ్ మీరా, నాయకులు విరాసత్ అలీ, ఉప్పల మెట్టయ్య గుప్త, తలకొక్కుల దుర్గాప్రసాద్, కనకయ్య, బొగ్గుల చందు, మామిడి శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి రెడ్డి, హన్మంత రెడ్డి, అహ్మద్, కుమ్మరి పోచయ్య, కొలిచేలిమి యాదగిరి, నర్సింలు, సత్యనారాయణ, కరీం పాల్గొన్నారు.



## నస్కల్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నస్కల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో గల ఎస్సీ కాలనీ నుండి సిసి రోడ్డు, మురికి కాలువ నిర్మాణానికి సిఆర్ఆర్ కింద 15 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, నాతి లక్ష్మాగౌడ్, లింగంగౌడ్, దేశెట్టి లింగం, మద్దికుంట శీను, మెట్టు వెంకట్, దుబాసి నర్సింలు, మంగళ దేవరాజ్, సురేష్, నారాయణ, రాజయ్య ఉన్నారు.



## నూనె గింజల సాగుతో రైతులకు అధిక ప్రయోజనం

### గజ్వేల్ ఎడిఎ బాబు నాయక్

**ప్రజాపక్షం/గజ్వేల్ :** నూనె గింజల తాగుతూ రైతులకు అధిక ప్రయోజనం ఉంటుందని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ తెలిపారు. బుధవారం అహ్మదీపూర్ లో నూనె గింజల సాగు పై రైతులకు అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూనె గింజల కొరతను దృష్టిలో పెట్టుకొని వివిధ సబ్సిడీలు అందజేస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టం చేశారు. నూనె గింజల పంటల సాగు పెంచాలనే ఉద్దేశ్యంతో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ ఆయిల్ సీడ్, జాతీయ నూనె గింజల పథకము క్రింద గ్రామాల్లో రైతులను చైతన్యం చేస్తూ పెద్ద ఎత్తున సాగుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కాగా ఉమేన్ ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజషన్ ద్వారా పొద్దుతిరుగుడు విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణి చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఓ నాగరాజు, నేతలు రామగౌడ్, రాంచంద్ర రెడ్డి, ఎఇఒలు అంజలి, మాధవి, డబ్ల్యూఎఫ్పిఓ ప్రతినిధులు రవీంద్రచారి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కుంగిన బ్రిడ్జి పైనుండి భారీ వాహనాల రవాణా

### ప్రమాదంలో ఉన్న బ్రిడ్జి అని బోర్డువేసినప్పటికీ పట్టించుకోని వాహనాదారులు, కన్నెత్తి చూడని అధికారులు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** సెప్టెంబర్ నెలలో తుఫాను కారణంగా భారీ వర్షాలు రావడంతో మండల కేంద్రంలోని మల్కా చెరువు మత్తడి బ్రిడ్జి కల్వర్టులు కొట్టుకపోవడం జరిగింది. వర్షాలు బంద్ అయిన తర్వాత 15 రోజుల వరకు నాలుగైదు గ్రామాలకు రాకపోకలు బంద్ అయినాయి. ప్రమాదంలో ఉన్న బ్రిడ్జి పై నుండి భారీ వాహనాలు వెళ్ళొద్దని ఇరిగేషన్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంటు పోలీస్ డిపార్ట్మెంట్, అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. బుధవారం భారీ వాహనాలు మొరం తరలిస్తున్న టిప్పర్లు నిత్యం డామేజ్ అయిన బ్రిడ్జిపై నుండి రాకపోకలు కొనసాగుతున్నాయి. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు కాంట్రాక్టర్లు బ్రిడ్జిని పట్టించుకోవడంలేదని బ్రిడ్జి కట్టించినట్లయితే వాహనాలకు ఇబ్బంది తొలగిపోతుందని పలువురు వాపోతున్నారు. రైస్ మిల్లులకు వద్ద లారీలు తరలించేది ఎట్లా..? పౌల్ట్రీ ఫారాలలకు ఫీడ్ తరలించేది ఎట్లా ?అంటూ పలువురు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిజాంపేట మత్తడి బ్రిడ్జిని వెంటనే నిర్మించే ఏర్పాట్లు చేయాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.



## పర్యావరణాన్ని కాపాడండి అంటూ అంగట్లో అవగాహన

**ప్రజాపక్షం/పాపన్నపేట :** యూత్ అండ్ ఎకో క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పాపన్నపేట లో ఉన్నత పాఠశాల విద్యార్థులు భూమిని కాపాడండి అంటూ పాపన్నపేట అంగట్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగడికి చుట్టుపక్కల మండలాల నుండి సుమారు 30 గ్రామాల ప్రజలు వస్తుంటారు, వీరికి విద్యార్థులు అంగట్లో తిరుగుతూ అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మొక్కలు నాటండి ప్రకృతిని కాపాడండి జంతువులను సంరక్షించండి, విద్యుత్ ఆదా చేయండి, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించండి, నీటిని సంరక్షించండి, కాలుష్యాన్ని నివారించండి చెత్త కోసం బుట్టలను వాడండి అంటూ అంగట్లో తిరుగుతూ పాంప్లెట్లు పంచుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మహేశ్వర్ , ఉపాధ్యాయులు వెంకటేశం, అంజా గౌడ్, ప్రవీణ్, భట్టు నాగరాజు, యాదయ్య, నింగప్ప, మోహరన్ రావు, వేణుగోపాల్ రెడ్డి, శ్రవణ్, రవికాంత్, కృష్ణ కాంత్, రియాజ్, శ్రీహరి, విశ్వనాథ్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.



## వరి పంట తగ్గించి ఆయిల్ పామ్ సాగును పెంచండి

**ప్రజాపక్షం/పాపన్నపేట :** వరి పంట సాగు తగ్గించి ఆయిల్ పామ్ సాగు చేసి అధిక దిగుబడి పొందాలని జిల్లా హార్టికల్చర్ మేనేజర్ పి.వి కిషన్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తపల్లి రైతు సేవా సహకార సంఘంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు పురస్కరించుకొని సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా అధ్యక్షతన ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు మూడు సంవత్సరాల తర్వాత ఎకరానికి 10 టన్నులు చొప్పున దిగుబడి వస్తుందన్నారు. వరి పంట బదులుగా ఆయిల్ ఫామ్ సాగు చేసినట్లయితే భవిష్యత్తులో నిరంతరంగా దిగుబడి పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారులు రామా గౌడ్, సంగమేశ్వర్, సొసైటీ డైరెక్టర్లు, సీఈఓ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పావీణ్యను కలిసిన ఎమ్మెల్యే చింతాప్రభాకర్



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** సంగారెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్,మాధురిలను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రబాకర్ కలెక్టర్ పి.ప్రావీణ్య దృష్టికి పలు ప్రధాన అంశాలను తీసుకొచ్చారు. ప్రజా వ్యవస్థలో తక్షణ చర్యలు అవసరమైన అంశాలను వివరించారు. ముఖ్యంగా తాగునీటి సమస్య రహదారులు ,మరమ్మతులు పెండింగ్ పనులు రైతులకు సమస్యల పరిష్కారం, వంటి విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

పసల్వాది ,కంద, ఇంద్రకరణ్, ఆరుట్ల, గ్రామాలలో ల్యాండ్ పూలింగ్ లో భూములు కోల్పోయన రైతులకు రైతు భీమా, రైతు భరోసా రావాడం లేదని వారికి సంబందించిన తగు చర్యలు తీసుకొని వారికి లబ్ది చందాల్సిన అంశాల విపులంగా చర్చించి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మునిదేవునిపల్లి 92 సర్వేలో టిజిఐఐసి ద్వారా భూములు కోల్పోతున్న భూములు పూర్తిగా సాగు చేస్తున్నటువంటి భూములు మినహాయింకపోతే సాగు చేసే వారందరూ వారి కుటుంబాలు రోడ్డున పడతాయని కలక్టర్‌కు వివరించారు. కచ్చితంగా భూములు తీసుకుంటే మాత్రం రైతులు సంతోషపడే విదంగా పరిహారం చెల్లించాలని కోరారు. అదే విధంగా భూమి నష్టపోతున్న వారికి ఇండ్ల ప్లాటు కేటాయించాలని కోరారు. గ్రీన్ ,ఆరేంజ్ లో ఉన్నందున పోలిషన్ పరిశ్రమలు ఏర్పాటు చేయమని ఎమ్మెల్యేకు కల్టక్టర్ వివరించారు. స్థానికులు ఉద్యోగ అవకాశాలు వచ్చే విదంగా చూడాలని కలెక్టర్‌కు ఎమ్మెల్యే సూచించారు. అలియా బాద్ గ్రామంలో 24 ఎకరాలు రైతులు భూమి పోరపాటున వాక్ఫ బోర్డు లో పడింది అట్టి దానిని వాక్ఫ బోర్డ్‌లోనుంచి తీసీవేయాలనకలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ వాక్ఫ బోర్డ్‌లో నుంచి తీసీవేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు రైతులున్నారు.

### జుజాల్పూర్‌లో 53వ జిల్లా స్థాయి

# బాల వైజ్ఞానిక సదస్సు ప్రదర్శనలు

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లాలోని నారాయణ ఖేడ్ మండలంలోని జుజాల్పూర్ లో ఉన్న ఈ తక్షల ప్రాంగణంలో 53 వ జిల్లా స్థాయి బాల విద్యా వైజ్ఞానికి సదస్సు ప్రదర్శనలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పార్లమెటు సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ ,నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయఖేడ్, సబ్ కలెక్టర్ ఉమా హారతి ,డిఈఓ, ఎస్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్బంగా నిర్వహించిన సదస్సులో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కార్ మాట్లాడుతూ భారత దేశ శాస్త్ర సాంకేతిక రంగాలలలో రాణించేందుకు విద్యార్థులు సైన్స్ పట్ల శ్రద్ధ కనబరిచి శాస్త్రవేత్తలుగ తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రపంచంలో ఆగరదామిగా భారత దేశం నిలించేందుకు విద్యార్థులు కృషి చేయాలని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో హైదరాబాద్ ఐఐటి ఏర్పాటు చేసేందుకు వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగ ఉన్న సమయంలో రాంచంద్రాపురం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేసి ఐఐటిని సాధించామని తెలిపారు. మారుమూల ప్రాంతంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామన్నారు.

నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఉపాద్యాయుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదన్నారు. విద్యార్థులకు మూడు రోజుల పాటు నారాయణ ఖేడ్లో సౌకర్యాలు కల్పించడం జరిగిందని నిర్వాహకుల తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి, వైజ్ఞానిక సదస్సుకు ఏర్పాటు చేసిన టీం సభ్యులు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణాపై అవగాహన

### నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమం

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** నాపాముక్త్ భారత్ అభియాన్ ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్బంగా మంగళవారం నాడు మహిళా శిశు వికాలంగుల ,వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ఆద్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం ,అక్రమ ఆధ్వర్యంలో రవాణా పై జెఎన్‌టీసీ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులకు అవగహాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ కార్యదర్శి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సమన్వయంలో సంగారెడ్డి జిల్లాలో మాదక ద్రవ్యాల మహిళా శిశు సంక్షేమ అక్రమ రవాణా ను అరికటేటందుకు ,మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అన్ని విద్యాసంస్థలు ,విశ్వవిద్యాలయాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ఏదేని అసాంఘీక కార్యకలపాలై జిల్లా యంత్రాంగానికి తెలియజర్చాలని కోరారు. సంగారెడ్డి జిల్లా ను మాదక ద్రవ్య రహిత జిల్లాయే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు. అదనపు కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత మాదకద్రవ్యాలకుదూరంగా ఉండాలని మాదకద్రవ్యాలపై విద్యార్థులకుఅవగాహన కల్పించుటకై వివిధ శాఖల సమన్వయముతో తెలంగాణ ప్రభుత్వము మిషన్ పరివర్తన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు గా తెలియజేసారు.

విద్యార్థులచే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో యందు ఎక్సైజ్ సీఐ జోగిపేట సాగర్‌రెడ్డి, జెఎన్‌టీయు యూనివర్సిటీ ప్రొఫెసర్ విశ్వనాథ్, రాజు దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, నషాముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా, నహిల్టపీల్డ్ రెస్పాన్స్ అదికారి సతీష్, మహిళా శిశు, దివ్యాంగుల ,వయోవృద్దుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బందిపాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ జయంతి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మండలకేంద్రం లోని శ్రీపాద చౌక్ వద్ద మాజీ ప్రధాని ఇందిరా ఘాంధీ జయంతి వేడుకలను కాంగ్రేస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కోట రాజబాబు,నాయకుడు కట్కం అశోక్ మాట్లాడుతూ దూశంలో పేదరిక నిర్మూలన కోసం ఇందిరాగాంధీ ఎనలేని కృషి చేసారని అన్నారు. ఈ ఆకర్యక్రమంలో కాగ్రేస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర,తిరుపతి రెడ్డి,ఎజాజ్,కడార్ల నాగరాజు, శివరాజ్, కోటమ్మయ్య, సాంబయ్య, సమ్మయ్య, మహేస్, సమ్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ పాలకవర్గం పునరుద్ధరణ

**ప్రజాపక్షం/రామాయంపేట :** రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం పాలకవర్గాన్ని పునరుద్దరిస్తూ బుదవారం అధికారులు ఆదేశాలు జారీ చేశారు. గత మూడు నెలల క్రితం ప్రభుత్వం పాలకవర్గాన్ని రద్దు చేయడంతో పాలకవర్గం కోర్టును ఆశ్రయించింది. కోర్టు ఆదేశాల మేరకు పాత పాలకవర్గాన్ని తిరిగి నియమించాలని కోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో అధికారులు తిరిగి చైర్మెన్‌గా బాదె చంద్రంతో పాటు మరో ఐదుగురిని డైరెక్టర్‌లుగా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# రైతులకు ఇబ్బందులు రాకుండా కరెంట్ కాంట్రాక్ట్ పనులు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా అధికారులపై ఒత్తిడి లేకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎవరైతే సక్రమంగా పనులు చేసేటోళ్లకే కరెంట్ కాంట్రాక్ట్ పనులిస్తున్నారని కరెంట్ కాంట్రాక్ట్‌ర్ల సంఘం నాయకులు వివరించారు. బుధవారం శివ్వంపేటలో కరెంట్ కాంట్రాక్టర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు గంటన్నగారి ఆంజనేయులు, తూప్రాన్ డివిజన్ అధ్యక్షులు పొలాస ఆంజనేయులు మాట్లాడుతూ అధికారుల సూచనలు, ప్రజా అవసరాల కోసమే రైతులకు ఇబ్బందులు కలగకుండా గ్రామాల వారిగా కరెంట్ కాంట్రాక్ట్ పనులు చేస్తున్నామే తప్పా ఊర్లను పంచుకొని కాదని వివరించారు. కరెంట్ కాంట్రాక్ట్ పనులకు సంబంధించి విద్యుత్ అధికారులకు కాంట్రాక్టర్లు పైసలివ్వడం ఉండదని ఆంజనేయులు స్పష్టం చేశారు. గతంలో తూప్రాన్ డివిజన్ పరిధిలో వెంకటేశం పర్మ్ పేరిట కాంట్రాక్ట్ పనులిస్తే అధికారులు అప్పగించిన కాంట్రాక్ట్ పనులు చేయకుండా రైతులను ఇబ్బందులు పెట్టడంతోనే పిల్లుట్ల వెంకటేశ్‌యాదవ్‌కు పనులివ్వడం లేదని ఆయన తెలిపారు. రత్నాపూర్ గ్రామంలో అధికారులకు సమాచారం లేకుండా కరెంట్ పనులు చేయడంతో కూడా కాంట్రాక్ట్ పనులను వెంకటేశ్‌కు అప్పగించడానికి అధికారులు కొంత ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కరెంట్ కాంట్రాక్ట్‌ర్ల సంఘం మండల సభ్యులు చింత మధు, గంట నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్‌గా రాజు యాదవ్ కొనసాగింపు

**ప్రజాపక్షం/రేగోడ్ :** పిఏసిఎస్ చైర్మన్గా రాజు యాదవ్ ను కొనసాగిస్తూ జిల్లా కోపరేటివ్ అధికారి ఆదేశాలు జారీ చేశారు రేగోడ్ సహకార సంఘం కమిటిని తొలగిస్తూ ఆగస్టు 14న ప్రత్యేక అధికారిని నియమించారు దీంతో చైర్మన్ రాజు యాదవ్ తో కమిటీ సభ్యులు కోర్టును ఆశ్రయిమించారు ప్రభుత్వం కమిటీల పై నిర్ణయం తీసుకునే వరకు కొనసాగించాలని స్టే ఇచ్చినట్లు రాజు యాదవ్ అన్నారు జిల్లా కోపరేటి అధికారి బుధవారం రేగోడ్ సొసైటీని కొనసాగిస్తున్నట్లు అదేశాలు ఇచ్చారు

## శ్రీ రుక్మిణి సమేత విఠలేశ్వరుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**ప్రజాఫక్షం/మునిపలి :** అందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంత కిరణ్ మునిపల్లిమండలోని అంతారం గ్రామంలో ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన జీవన్ముక్త మహారాజ్ ఉత్సవంలో మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శివకుమార్ ,మండల మాజీ జెడ్పీటీసి పైతర మీనాక్షి సాయికుమార్ ,మాజీ ఎంపీపీ గౌడిగామ శైలజా శివశంకర్లతో కలిసి శ్రీరుక్మిణి సమేత విఠలేశ్వరుని దర్శించుకున్నారు. శ్రీ జ్ఞానేశ్వర్ మహారాజ్ చంటి క్రాంత కిరణ్ ను శాలువాతో సన్మానించి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బండారి పాండు అంతారం మాజీ సర్పంచులు , ఎడ్ల శంకర్, పట్లోళ్ల సిద్దు మునిపల్లి, మాజీ సర్పంచ్ కర్ చల్ల రమేష్, నాయకులు చాట్ల రామకృష్ణ అయ్యల స్వామి ,మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బి.సి ఉపకారవేతనాలకు దరఖాస్తులను ఈనెలాఖరులోగా అందజేయాలి

### -జిల్లా వెనుకబడిన అధికారి ఆకారపు జగదీష్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** బి.సి ఉపకారవేతానలకు దరఖాస్తులను ఈ నెలాఖరులోగా అందజేయాలని జిల్లా వెనుకబడిన అధికారి ఆకారపు జగదీష్ తెలిపారు. జిల్లాలోని జెడ్పీ హెచ్ఎస్ ఏయిడేడ్, మున్సిపల్ పాఠశాలల్లో 9,10తరగతులు చదువుచున్న బిసి ,ఈబిసి విద్యార్థులు ఇందుకు అర్హులని 2025 26 విద్యాసంవత్సరానికి ప్రతి విద్యార్థికి రూ. 4వేల చొప్పున ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ మంజూరు చేయబడుతుందని ఆయన తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతం వారు, రూ.1.50 లక్షలు ,రూ. 2లక్షల లోపు ఆదాయం ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు htpps ‖ telanganaepass egg gov in వెబ్ సైట్‌లో ఆదార్ కార్డు ,కుల ఆదాయం పాస్ పోర్ట్ సైజ్ పోటో ,బ్యాంకు పాస్ బుక్ కాపీ స్టడీ సర్టిపికెట్ జత చేసి ఆన్ ద్వారా దరఖాస్తు చేయలన్నారు. దరఖాస్తు చేసిన హార్ట్ కాపీలు ,దృవీకరణ, పత్రాలను జతపరిచి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు.